

తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ సభ ప్రాంగణం

## నేడు తిరుమలగిరికి సీఎం కేసీఆర్

- సీఎం కేసీఆర్ బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి
- భారీగా తరలిరానున్న జనం
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కిశోర్, ఎస్పీ రాహుల్ హెగ్డే

తిరుమలగిరి, అక్టోబర్ 28 : బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం తిరుమలగిరికి రానున్నారు. మండల కేంద్రంలోని సూర్యాపేట రోడ్డులో నిర్వహించే తుంగతుర్తి సమర శంఖారావం సభకు సీఎం హాజరై ప్రసంగించనున్నారు. సభా నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నియోజక వర్గం నుంచి వేలాది మంది సభకు తరలి రానున్నారు. సీఎం కేసీఆర్ హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 2 గంటలకు నేరుగా సభా ప్రాంగణం సమీపంలో ఏర్పాట్లు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అనంతరం సభలో ప్రసంగిస్తారు. వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు. 60 వేల మందికి పైగా జనం సభకు తరలి రానున్నట్లు బీఆర్‌ఎస్ శ్రేణులు తెలిపాయి.

### నియోజకవర్గం గులాబీ మయం..

తుంగతుర్తి నియోజక వర్గంలోని 9 మండలాలు సీఎం కేసీఆర్ రాక సందర్భంగా గులాబీ మయమయ్యాయి. అడుగడుగునా గులాబీ దళపతి కౌటౌట్లు ఏర్పాటు చేశారు. ప్రజలు, అభిమానులు, పార్టీ శ్రేణులు సభకు భారీగా తరలి వచ్చేలా గ్రామాల్లో ముమ్మర ప్రచారం సాగింది.

సీఎం రాకతో నియోజక వర్గానికి మరింత మేలు జరుగుతదని ప్రజలు భావిస్తున్నారు. వెనుకబడిన తుంగతుర్తి ప్రాంతం బీఆర్‌ఎస్ పాలనలో ఊహలకు అందని రీతిలో అభివృద్ధి చెందింది. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్, ఎమ్మెల్యేగా గాదరి కిశోర్‌కుమార్ గెలిస్తే నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందుతుందని ఇక్కడి ప్రజలు భావిస్తున్నారు.

### పార్కింగ్ స్థలాలు..

సీఎం కేసీఆర్ బహిరంగ సభకు నియోజక వర్గం నుంచి వచ్చే వాహనాలకు మూడు మార్గాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. మోత్కూర్, అడ్డగూడూరు, శాలిగౌరారం మండలాల నుంచి వచ్చే వాహనాలు కూరగాయల సంతలో, నాగారం, జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి, నూతనకల్, మద్దిరాల మండలాల నుంచి వచ్చే వాహనాలకు సూర్యాపేట రోడ్డులోని ఇమ్మడి నర్సయ్య ఎస్టేట్‌లో, తిరుమలగిరి మండలంలోని జలాల్‌పురం, మామిడాల, గుండెపురి, వెలిశాల, బండ్లపల్లి, మాలిపురం తదితర గ్రామాల నుంచి వచ్చే వాహనాలు తొర్రూర్ రోడ్డులోని వెంచర్‌లో పార్కింగ్ చేసేలా ఏర్పాట్లు చేశారు.

### సీఎం కేసీఆర్ రాకతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి



సీఎం కేసీఆర్ బహిరంగ సభతో వెనుకబాటుకు గురైన తుంగతుర్తి నియోజక వర్గం మరింతగా అభివృద్ధి దిశగా పయనించనున్నది. పదేండ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తుంగతుర్తి నియోజక వర్గం రూపురేఖలు పూర్తిగా మారాయి. 60 ఏండ్లలో జరుగని అభివృద్ధి పదేండ్ల కాలంలో జరిగింది. మరోమారు బీఆర్‌ఎస్‌ను గెలిపించి నియోజక అభివృద్ధికి బంగారు బాటలు వేయాలని ప్రజలు భావిస్తున్నారు.

– ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

### భారీ బందోబస్తు..

సీఎం కేసీఆర్ సభకు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ రాహుల్ హెగ్డే భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ స్థలాలను పర్యవేక్షించారు. వాహనాల మళ్లింపు, పార్కింగ్ స్థలాల వద్ద వాహనాల నిలిపివేత వంటి అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. ఐదుగురు అదనపు ఎస్పీలు, 10 మంది డీఎస్పీలు, 42 మంది ఇన్‌స్పెక్టర్లు, 400 మంది సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారు. కేంద్ర బలగాల సిబ్బందికి తిరుమలగిరి పాలిటెక్నిక్ కళాశాల యందు వసతి ఏర్పాటు చేయగా వసతి సదుపాయాలను ఎస్పీ పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ నాగభూషణం, సీఐ శివశంకర్, ఎస్‌ఐ ప్రసాద్, సైదులు పాల్గొన్నారు.



సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే



తుంగతుర్తిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## ఎమ్మెల్యే కిశోర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

- గానుగుబండ సర్పంచ్ రామచంద్రారెడ్డి

తుంగతుర్తి, అక్టోబర్ 28 : బీఆర్‌ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను జరుగబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామని గానుగుబండ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని గానుగుబండ, వెంపటి, బండరామారం, రావులపల్లి, కాశితండా, వెలుగుపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే కిశోర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం గానుగుబండలో ఇటీవల మృతి చెందిన గగన్‌దీప్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం, క్వింటా బియ్యం సర్పంచ్ నల్లు రాంచంద్రారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గడ్డం ఉప్పలయ్య, ఆకారపు సైదులు, ఉపేందర్, ఎల్లబోయిన భిక్షం నాయుడు, గోపగాని రమేశ్‌గౌడ్, గోపగాని శ్రీను, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, ఉప సర్పంచ్ పాలపాక పరమేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండగాని శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కంచర్ల కుశలవరెడ్డి, యూత్ అధ్యక్షుడు పంజాల ప్రవీణ్, వీరన్న, పంజాల యాదగిరి, పోలెపాక సోమయ్య, మల్లేశ్, రమేశ్, వార్డు సభ్యులు సూర్య ప్రకాశ్, కట్ల చంద్రయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : మండల వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మ్యానిఫెస్టోపై అవగాహన కల్పిస్తూ కారు గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమాల్లో రైతు బంధు సమితి జిల్లా కో–ఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్, కన్న వీరన్న, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మద్దిరాల : జి కొత్తపల్లిలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ గెలుపొందాలని పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

- తాసీల్దార్ శ్రీనివాస్‌రావు

నూతనకల్, అక్టోబర్ 28 : 18 ఏండ్లు నిండిన యువతీయువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం తాసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 30 లోపు ఓటు కోసం ఆన్‌లైన్‌తో పాటు స్థానిక బీఎల్‌ఓలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో డీటీ శ్రీధర్ పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- బీఆర్‌ఎస్ మోత్కూరు మున్సిపల్ అధ్యక్షుడు కళ్యాణ్ చక్రవర్తి

మోత్కూరు, అక్టోబర్ 28 : తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు జరుగనున్న సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మోత్కూరు మండల, మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ అధ్యక్షులు పొన్నెబోయిన రమేశ్, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి కోరారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి కుటుంబం నుంచి ఇంటికో మనిషి తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, నాయకులు అవిశెట్టి స్వామి, సతీశ్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : తిరుమలగిరిలో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చౌళ్లరామారం గ్రామంలో తుంగతుర్తి సమర శంఖారావం సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, నాయకులు మెట్టు భాస్కర్‌రెడ్డి, తోట కృష్ణారెడ్డి, తోట భాస్కర్‌రెడ్డి, కూరాకుల జయమ్మ, ఖమ్మంపాటి నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

నూతనకల్ : తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య కోరారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ..పార్టీ ప్రతి కార్యకర్త బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడప గడపకు వెళ్లి వివరించాలని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీపీ భూరెడ్డి కళావతీసంజీవరెడ్డి, జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు చూడి లింగారెడ్డి, బద్దం ప్రశాంత్‌రెడ్డి, పన్నాల సైదిరెడ్డి, బత్తుల సాయిల్‌గౌడ్, ఆయా గ్రామాల కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మోత్కూరు సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు కళ్యాణ్ చక్రవర్తి

నాగారం : తిరుమలగిరిలో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరుతూ మండలంలోని వర్ధమానుకోటలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి పోస్టర్లు అతికించి ప్రచారం నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు సభకు హాజరు కావాలని కోరారు. సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు నరసింహారెడ్డి, ఎంపీటీసీ వడ్డే పరశురాములు, ఈదుల కిరణ్‌కుమార్, ఎలుక సైదులు, కన్నబోయిన మల్లేశ్, కల్లెట్లపల్లి శ్రీనివాస్, అనిల్, బెల్లి నరేశ్, నాతి మహేశ్ పాల్గొన్నారు.



నాగారం : వర్ధమానుకోటలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



అడ్డగూడూరు : తుంగతుర్తి సమర శంఖారావం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి యాదయ్య

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

- మండల ప్రత్యేకాధికారి యాదయ్య

మోత్కూరు, అక్టోబర్ 28 : ధాన్యం అమ్మకాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని మండల ప్రత్యేకాధికారి పి.యాదయ్య అన్నారు. శనివారం మోత్కూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలు సజావుగా నడిచేలా సంబంధిత మండల అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అంతకుక్రితం మండలంలోని ముశిపట్లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, ఏఓ స్వప్న, ఏపీఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### గర్భిణులు టీకాలు వేసుకోవాలి

నూతనకల్, అక్టోబర్ 28 : గర్భిణులు, చిన్నారులు క్రమ తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలను వేసుకోవాలని వైద్య సిబ్బంది అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం గర్భిణులు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాల క్యాంప్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.